epaper.janamvoice.com
www.janamvoice.com

PRGI NO:TGTEL/26/A0383
డైనమిక్ జనం వాయిస్
తెలుగు దినపత్రిక WWW.JANAMVOICE.COM

07.11.2026
శనివారం రామగుండం

రాజకీయాల్లో భర్త అడుగులో అడుగు.

ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తూ ప్రత్యేక గుర్తింపు.

రాజకీయ ప్రస్థానంలో రాజ్ ఠాకూర్ కు కొండంత అండ.. మనాలి ఠాకూర్!

ఆపదొస్తే నేనున్నానంటూ ముందుకొచ్చే మనసున్న నాయకురాలు!

ప్రజా సేవలో భర్తకు ఏమాత్రం తీసిపోని సతీమణి!

ఎమ్మెల్యే కుటుంబం అంటే అధికారం కాదు.. ఆప్యాయతకు చిరునామా!

అధికారం ఆయనది ఆప్యాయత ఆమెది

భర్తకు బాసటగా.. ప్రజలకు భరోసాగా మనాలి ఠాకూర్





జనం వాయిస్, రామగుండం:

రాజకీయాల్లో పదవులు కొందరికే దక్కుతాయి.. కానీ ప్రజల మనసుల్లో స్థానం సంపాదించుకోవడం మాత్రం సేవా గుణం ఉన్నవారికే సాధ్యం. రామగుండం నియోజకవర్గంలో ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ రాజకీయ ప్రస్థానానికి వెన్నుదన్నుగా నిలుస్తూ, మరోవైపు ప్రజలకు ఆప్యాయతను పంచుతున్న వ్యక్తిగా ఆయన సతీమణి మనాలి ఠాకూర్ ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. భర్త రాజకీయ బాధ్యతల్లో బిజీగా ఉన్నా, తాను కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు.

రాజకీయ కుటుంబాలకు చెందిన వారు ప్రజలకు దూరంగా ఉంటారనే అభిప్రాయానికి భిన్నంగా మనాలి ఠాకూర్ ప్రజల మధ్యకు వెళ్తూ, వారి సమస్యలు, అవసరాలను తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. భర్తకు రాజకీయంగా అండగా నిలుస్తూనే తనదైన శైలిలో ప్రజలతో అనుబంధాన్ని పెంచుకుంటున్నారు. ఒకవైపు ఎమ్మెల్యేగా రాజ్ ఠాకూర్ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుంటే, మరోవైపు మనాలి ఠాకూర్ సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా కుటుంబానికి ప్రజల్లో మరింత చేరువను తీసుకొస్తున్నారు.





రాజకీయాల్లో ఆయనకు బలం.. ప్రజలకు ఆమె భరోసా!

రాజకీయాల్లో నాయకుడి వెనుక నిలిచే కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకం. అయితే మనాలి ఠాకూర్ పాత్ర కుటుంబానికే పరిమితం కాకుండా ప్రజా జీవితంలోనూ కనిపిస్తుండటం విశేషం. భర్తకు తగ్గ భార్యగా ప్రతి అడుగులో తోడుంటూ, ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తున్న ఆమె సేవా దృక్పథం రామగుండం నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారుతోంది. అధికారం భర్త చేతిలో ఉన్నా.. ఆప్యాయతతో ప్రజలకు చేరువ కావడంలో మనాలి ఠాకూర్ తనదైన ముద్ర వేస్తున్నారనే చెప్పాలి.



భర్తకు తోడుగా.. ప్రజలకు చేరువగా!

ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పాల్గొనే పలు కార్యక్రమాల్లో మనాలి ఠాకూర్ కూడా భాగస్వాములవుతున్నారు. భర్తకు కేవలం కుటుంబ సభ్యురాలిగానే కాకుండా, రాజకీయ ప్రయాణంలో నైతిక బలంగా నిలుస్తున్నారు. ప్రజా కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ మహిళలు, స్థానిక ప్రజలతో మమేకమవుతున్నారు. రాజకీయాల్లో భర్త విజయం వెనుక కుటుంబ సహకారం ఎంత ముఖ్యమో తన పాత్రతో చాటుతున్నారు.

ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా..

నియోజకవర్గంలో ఏ కుటుంబానికి కష్టం వచ్చినా, ఆపద ఎదురైనా తమ వంతు సహాయం అందించేందుకు మనాలి ఠాకూర్ ముందుంటున్నారనే అభిప్రాయం స్థానికంగా వ్యక్తమవుతోంది. బాధిత కుటుంబాలను పరామర్శించడం, వారికి ధైర్యం చెప్పడం, అవసరమైన సమయంలో సహాయ సహకారాలు అందించడం ద్వారా మానవీయ కోణాన్ని చాటుకుంటున్నారు. కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన ప్రజాసేవ అనే సందేశాన్ని తన కార్యాచరణతో చాటుతున్నారు.

పదవుల కోసం కాదు.. ప్రజల మధ్య ఉండటమే లక్ష్యంగా!

